దేశావరి	౧౯	౮	౦
గోధుమలు	౧౩	౦	౦
బన్సీ	౧౮	౦	౦
అష్కీరీ	౧౫	౦	౦
పోటియా	౧౩	౦	౦
ఎర్రగోధుమలు	౧౩	౧౨	౦
జొన్నలు	౫	౫	౦
తెల్లజొన్నలు	౧౦-౫	౮	౦
పచ్చజొన్నలు	౬	౮	౦
పచ్చికట్టుజొన్నలు	౭	౮	౦
శెనగలు	౧౩	౧౨	౦
కొందులు	౮	౧౨	౦ నుంచి
	౧౦	౮	౦ వరకు
మినుములు	౧౧	౮	౦
లంకలు	౧౨	౬	౦
సజ్జలు	౯	౮	౦
కుసుములు	౯	౪	౦
పప్పు			
శెనగపప్పు	౧౨	౮	౦
కంది ,,	౧౯	౦	౦
వేరుసెనగ ,,	౧౫	౦	౦
అంకర ,,	౧౩	౧౨	౦
మినుప ,,	౧౮	౦	౦
పెసర ,,	౧౮	౮	౬
బెల్లము	౧౨	౫	౦
పప్పు	౧౨	౦	౦
పత్తిగడ్డ	౩	౪	౦
తెల్లచనుగు	౧౨ నుంచి ౨౦ వరకు		
చక్కెర మాను (౪౦ సే)			
జావా ,, ,,	౧౪	౦	౦
బొంబాయి ,, ,,	౧౩	౧౪	౦
మద్రాసు ,, ,,	౧౩	౧౯	౦
నిజామాబాదు ,, ,,	౧౩	౧౨	౦
ఎర్రగచక్కెర ,, పల్ల	౧౬	౨	౦
దబ్బుడుచక్కెర ,,(౪౦ సే)	౧౬	౧౨	౦
ఎల్లిగడ్డ ,౧౨సే	౩	౧౨	౦
అల్లం ,, ,,	౨	౪	౦
మణుగు ౧౨ సే			
కొబ్బెరనూనె	౪	౫	౦
కుసుమనూనె ,,	౩	౫	౦
నువ్వులనూనె ,,	౩	౧౨	౦
వేరుసెనగనూనె ,,	౨	౧౪	౦
పుండినూనె ,,			
కిరోసిన్ (గ్యాస్),, డబ్బా ౧కి			
నెయ్యి దిమణుగు ౪౦ సే			
విదరునెయ్యి ,, ,,	౪౨	౦	౦
తెలంగాణా ,, ,,	౪౦	౦	౦
వనస్పతి డబ్బా ౧కి ౧౦౧	౨	౦	
బంగారు తు ౧కి	౪౫	౮	౦
వెండి ౧౦౦ తు	౬౫	౦	౦
తు ౧కి	౦	౦	౬
సవరన్ ౧కి తల్లారు రూ	౨౮	౪	౦
మోరకం			
పాలీకి తల్లార్లు	౧౬	౨	౦
తల్లారు పాలీలు	౧౯	౧౨	౦
ఆముదాలు బస్తా	౧౧	౪	౦
వేరుసెనగ	౮	౪	
బుడ్లలు పల్లా ౧కి	౫	౪	౦
పప్పు పల్లా౧కి	౧౨	౦	౦

గమనిక:—

ధరలు ప్రతివారము పరిశీలించబడి తెలుపబడుచుండును. అయినను ఏమైన ... ధరలకు పత్రికవారు బాధ్యులు ... రాలలో జిల్లాలలో వ్యాపారము ... గొప్పవర్తకులు తమతమ గ్రామముల ధరలను పత్రికలో తెలిపినచో వారి వ్యాపారాభివృద్ధికి మంచిప్రచారము కలుగును.

జపానులో గృహపరిశ్రమలు

(జె. బి. శర్మగారు)

మద్రాసు రాజధాని మాజీమంత్రి శ్రీ యస్. రామనాథం యం. యే. గారి ఉపన్యాస సారాంశము:

ఈనూలు వడకు ప్రదర్శనము ప్రారంభించ వలసినదిగా నన్ను కోరినందుకు వందనములు. ఈ పనిజరపటము నాకు సంతోషముగ వున్నది. ఈ సందర్భమున నేను నా జపాను యాత్రనుగురించి అక్కడి గృహపరిశ్రమలనుగురించి ముఖ్యముగా అక్కడి బట్టలపరిశ్రమనుగురించి చెప్పదలచినాను. జపాను దేశమునకు మనదేశమునకు అనాది నుండి సంబంధముకలదు. వారి ఆచార వ్యవహారములకు, మన ఆచార వ్యవహారములకు, చాల పోలిక లున్నవి. మనవలె వాళ్ళు కుర్చీలు, బల్లలు వాడరు. బహిరంగ సభలలో కూడ కుర్చీలు వాడు ఆచారము లేదు దేవాలయములలో కూడ శిల్పకళ మనదేవాలయములలోవలె నేయుండును. వాళ్ళంతా బౌద్ధులు. దేవాలయాలన్నిటిలో కూడ మూలవిరాలు. విగ్రహము, బుద్ధవిగ్రహము అయియున్నది. ఈరోజున ఇక్కడ చెప్పవలసినది మనఖద్దరుద్యమమునకు వారినాగరికతకు ఎటువంటిసంబంధము వున్నదను సంగతి జపాను దేశములో అదేయిటి గుడ్డలపరిశ్రమ మరిఏయితరదేశములోనులేదు పూర్వం యింగ్లండుదేశము ఎక్కువఉత్పత్తి చేయుచుండెడిది. యిప్పుడుయింగ్లండుకంటెకూడ ఎక్కువగ జపానులో ఉత్పత్తి ఎక్కువైనది. జపానుగుడ్డ మనదేశములో ఎంతచవకగవుందో తెలుసును. ఎట్లా జపానువారు అన్ని దేశాలకంటె చవకగ అమ్మకలుగుతున్నారు. ఈరహస్యాన్ని ఏమిటని ఆలోచించుచున్నారు. ముడిపదార్థానికొని పట్టుకొని వెళ్ళుతున్నారు చవకగ అమ్ముతున్నారు. ఇక్కడ మనపొలాల్లో పండినపత్తిని చెన్నపట్టణంలోనో, కలకత్తాలోనో రైలుమీద వేసి అక్కడనుంచి సముద్రముమీద తీసుకొని వెళ్ళి అక్కడబట్టలు తయారుచేయుచున్నారు. ఈముడి పదార్థాన్ని అక్కడకు తీసుకొని వెళ్ళి బట్టగ తయారుచేసి దానినిమళ్ళీ సముద్రముమీద వేసి చెన్నపట్నం తీసుకొనివచ్చి చవకగ యివ్వకలుగుతున్నారు ఒకగుడ్డమాత్రమేకాదు. విదేశాలనుంచి వచ్చు యితరవస్తువుల విషయంలో కూడ అంతే కొంతమంది అనుకుంటారు. యితరదేశస్థులకంటె వ్యాపారమునడపించటములో ఎక్కువ తెలివిగలవారని జపానువారు, జపానులో ఫ్యాక్టరీలలో కూలీ తక్కువ యిస్తారనుకుంటారు జపానులో కూలీవాడు ఎక్కువ కాలము కష్టపడి పనిచేస్తాడని అనుకుంటారు. ఇది ఏదీనిజముకాదు. మనందరిమోస్తరుగ వాళ్లుకూడ మనుష్యమాత్రులే, వీరికియంత్రసామగ్రికూడ చెప్పుకోతగినంతలేదు దీనికంతటకు రహస్యము ఎక్కడవున్నదీ? వాళ్ళదేశాభిమానములోవున్నది. ప్రపంచంలో వాళ్లకున్నంతదేశాభిమానము మరేయితర జాతికిలేదని అనిపించుచున్నది ఈ ప్రస్తుతవిషయములో కొన్ని సంగతులు మనవిచేస్తాను. దేశములోనికి దిగుమతిఅయ్యే ముడిపదార్థాలకు చాల జాగ్రత్తగ లెఖ్ఖలు వుంచుతారు. విదేశములనుంచి వారి దేశములోనికి దిగుమతిఅయిన దూదిలో నుంచి యిన్నిగజాల గుడ్డ తయారైనదని లెఖ్ఖవేస్తారు. ఈవిదేశపుపత్తితో తయారైనగుడ్డను ఒక గజముగుడ్డనుకూడ జపానుదేశస్థులు ఉపయోగించుటకు వీలులేదు. అబట్ట అంతా అమ్మకము కావాలి. విదేశాలలో విడుదల కావాలి. ఖరీదు రూపకముగా బంగారము వాళ్లదేశములోనికి చేరాలి. అదిమిగిలినదేశాలతో పోటీపడి అమ్మాలి. కొద్దిలాభానికికూడ అమ్ముతారు. కొద్దిలాభము ఎంతవరకు సంపాదించుట వీలువుంటుందో అంతవరకు అమ్ముతారు. అరువుఎవ్వరికీ యివ్వరు. ఈబట్టలవ్యాపారములో సంపాదించిన లాభము నుబట్టి యినుము, పెట్రోలు కొంటారు. ఈసామాగ్రికొని పరిశ్రమలకు యంత్రసామాగ్రిని నిర్మించుకుంటున్నారు. జపాన్ సామ్రాజ్యము స్థాపించాలనేటువంటి సైనికజాతి. కాని సైన్యమునకు కావలసినపదార్థములు అక్కడదొరకవు. ఈ వ్యాపారలో! యింకా యితరవస్తువులుఅమ్మిన దానిమీదవచ్చే లాభముతో సైనికయంత్రాలను కొంటున్నారు జపానువారు అమ్మకమునకు తయారుచేసేగుడ్డనుకట్టరు కట్టకపోతే ఏమికట్టుతారని అడగవచ్చును వాళ్ళు కట్టుకట్టుకుంటారు, అగుడ్డ పత్తితోతయారుచేసినదిగాదు. అక్కడ ప్రత్తిపండదు. ఆదేశములో ఏమిపెరుగుతుందో దానిని బట్టగనారుస్తారు. ఖద్దరులోవుండే రహశ్యముఅదే, వాళ్ళదేశములో ఒకవిధమైన చెట్టువున్నది ఆచెట్టు బెరడునుంచి నారతయారుచేసి బట్టలుతయారుచేస్తారు. రాముడు వల్కలాలుధరించాడని పురాణాలు వ్రాసినాయి దానిని (Staple fibre) అనిఅంటారు. దీనిని గురించి మద్రాసుప్రభుత్వపరిశ్రమల డైరెక్టరు గారు వ్రాసారు. ఈపద్ధతిని తయారుచేసిన దారముచాల సున్నితముగ వుంటుందని చెప్పారు. దీనినిగురించి ఏమిటో తెలుసుకుందామని వెళ్ళాను. చూచినతరువాత ఏమీలేదని తెలిసినది. దానితో తయారయినబట్ట అట్టేకాలంవుండదు. తడిపితే పనికిరాదు. కట్టుకొనుటకు సౌకర్యముగఉండదు. అయితే బాగుండకపోయినప్పటికికూడ జపానుదేశస్థులు యావన్మంది ఈగుడ్డలకట్టుకుంటారు జపాను చక్రవర్తిదుస్తులనుకూడ ఈనారనూలుతో తయారుచేస్తారు. అన్నీ తెలిసినప్పటికికూడ అబట్టతోనె కాలముగడపాలనిపట్టుదల యెందుకుకలిగినదీ తెలుసుకోవాలి, వాళ్ళు దేశాభిమానులు కనుక అట్లాంటిబట్టలుధరించారు. జపానువారికి యంత్రాలులేవు. నూలుబట్టలేదు. అయినప్పటికి ప్రపంచములోవున్న పెద్దజాతులలో ఒక జాతిగ పరిగణింపబడుచున్నారు. ప్రతిజాతికూడ స్వదేశాభిమానముగల్గి వాళ్ళ దేశసరకులనే ఉపయోగించవలెననుకోరికవుండాలి. లేనియెడల బలము వుండదు. శక్తివుండదు దేశానికిశక్తి, ఆర్థికసౌష్టవముమీద ఆధారపడియున్నది. ఆర్థికశక్తిదేశాభిమానముమీద ఆధారపడియున్నది. జపానువారినుండి మనము నేర్చుకొనవలసినది దేశాభిమానము, ఆదేశాభిమానము లేనిజాతికి మోక్షములేదు అనంగతిగ్రహించవలసినది, కోరుచున్నాను

అఖిలభారత హిందూ మహాసభ

న్యూఢిల్లీనుండి అఖిలభారత హిందూమహాసభా కార్యదర్శిగావున్న పద్మరాజజైన్‌గారు యీ క్రిందివిధముగా వార్త పంపుచున్నారు–

"దేశీయ సంస్థానాలలో హిందూమహాసభపేరిట కొందరు తమంతటతామే అధికారములేకుండా చందాలు వసూలుచేసుకొని వెళ్ళుచున్నారని తెలిసినది. మరియు కొందరి దృష్టిలో "హిందూ," "హిందూవార పత్రిక," "హిందూ ఔట్‌లుక్" అను పత్రికలు హిందూమహాసభా పత్రికలను కొనుచున్నారు. ఇవి భాయీపరమానందుగారి సొంతపత్రికలని వీ.డీ. సావర్కరుగారు ఎన్నిమారులు తెలిపియున్నారు. చందాలిచ్చువారు అనుగ్రహించి న్యూఢిల్లీలో అఖిలభారత హిందూ మహాసభా కోశాధ్యక్షునిపేర పంపగలరు.

పూర్వపు మదరాసు మంత్రిపై నిషేధాజ్ఞ

బెంగుళూరు, అక్టోబరు ౨౮

బెంగుళూరుకు ౭౦ మైళ్లదూరంలోనున్న చిక్బల్లాపూరులోగాని, దానికిచుట్టు మూడుమైళ్లదూరములోగాని అయిదుగురు, అంతకంటె ఎక్కువమంది ఉండేసభలలో ఉపన్యాసాలు ౧౨ రోజులవరకు చేయరాదనుఆజ్ఞను కోలారుజిల్లా మేజిస్ట్రేటుగారు మైసూరు కాంగ్రెసులో ప్రసిద్ధులైన కే-వి-రెడ్డి, సంపంగిరామయ్య మున్నగు నలుగురికిని, పూర్వము మదరాసుప్రభుత్వమునందు స్థానికస్వపరిపాలనశాఖ మంత్రియగు బి. గోపాలరెడ్డి గారికిని, ప్రధానమంత్రిగారి పార్లమెంటరీసెక్రటరీయగు ఏ. కాశీశ్వరరావు గారికిని అందజేసినారు.

బ్రిటిషు నౌక శత్రువులచే ముంచబడుట

శత్రువిమానముతో ధైర్యముగు పోరాటము

ప్రయాణీకులను కొనిపోవుచున్న "ఎంప్రెస్ ఆఫ్ ఇంగ్లండు" అను పెద్ద బ్రిటిషు నావను శత్రు విమానచర్యలవల్ల నిప్పంటుకొనినందున ఆనావను ఖాళీచేయవలసివచ్చెను. నావలోనున్న ౬౪౩ గురిలో ౫౯౮ మందినిరక్షించి బ్రిటిషుయుద్ధనావలు ఇంగ్లండుకుకొనివచ్చెను. నావను పైకితీయుటకు ప్రయత్నములుజరిగినవి. మునిగిపోవుచున్న నావను పైకిలాగి తగ్గులుఈడ్చుకొనిపోవుచుండగా దారిలో పేలి మునిగిపోయెను. అందువల్ల ఆప్రయత్నములు ఫలించలేదు. బ్రతికి బయటపడ్డవారిలో చాలామంది సైనికుల కుటుంబములు: కొద్దిమంది సైనికులు ఈనావలో అమర్చిన, విమాన ధ్వంసక ఫిరంగులా నతినేర్పుతో ఉపయోగించి విమానములకు బెదరుకలిగించుటయే ఇంతస్వల్పమరణ సంఖ్యకు కారణము.

ఐర్లండుకు ౭౦౦ మైళ్ళు పశ్చిమమున నావకు అక్టోబరు ౨౬వ తేది ఉదయం ఈవిపత్తుసంభవించినది. మొట్టమొదట బాంబులువేసినవిమానములు అంతరావమైమరలవచ్చి ౭ బాంబులు పడవేయసాగెను. వీటిలోకొన్ని చిచ్చుబాంబులు–బాంబులుప్రేలుటవల్ల కొందరుమరణించిరి. ఆపత్సమయమున ప్రాణరక్షణకై ఉపయోగించుటకు వీలుగా నావలో అమర్చియుంచినకొన్ని లైఫుబోటులమునిగిపోయెను. విమానదళమునకు సంబంధించిన మరికొందరు నావలోనుండిరి.

వరంగల్ పట్టణాభివృద్ధి

వరంగల్‌లో ౭౦౦౦౦ వేల రోడ్లు కట్టివేయుచున్నారు. చాలాఇరుకుగానుండు వాడలుపడగొట్టి విశాలపరచుచున్నారు జిల్లా బోర్డువారు ఈ రోడ్డు ఈపనికై లక్షలు ఖర్చుపెట్టినారు

మురికికాల్వలు శుభ్రముగు మున్నవి. మురికికాలువలను బాగా నిర్మించుచున్నారు. ౭ మైళ్ళ మురికికాలువలను నిర్మించుచున్నారు. దీనికై ౭లక్షలను ప్రభుత్వమువారు వ్యయంచేయనున్నారు ఎలెక్ట్రికుదీపాలవ్యాప్తి పెద్దరోడ్లపై జరుగుచున్నది

యుద్ధమునకు రెండవరంగము

సూయెజు సముద్రశాఖాప్రాంతపు దేశాలు

తెరచాటున సన్నాహముల అర్థమునుగూర్చి ఇండియామంత్రివివరణ

అక్టోబరు ౨౭ వ తేది ఆదివారము సాయంకాలము ఇండియామంత్రి యల్ యస్ ఆమెరీగారు గోస్పోర్టులో ఉపన్యసించుచు, ఇప్పుడు రుమేనియాలో జర్మనుల ఆక్రమణము, బల్గేరియా ఆక్రమణకై జర్మనీయత్నము, ఫ్రాంకో, పెటెయినుగారలతో హిట్లరుసంభాషణలు వీటిఅన్నిటి అంతరార్థము సూయెజుసముద్రప్రాంతపు దేశాలకు యుద్ధరంగము మారగలదనియే అని చెప్పిరి.

బ్రిటిషు సామ్రాజ్యమునకంతటికిని హృదయమగు బ్రిటనుపై ఒక్కదెబ్బవేసి ఆసామ్రాజ్యమును కూలద్రోయగాలనివాడై హిట్లరుఇప్పుడు బ్రిటనుతర్వాత ఈసామ్రాజ్యమునకు ముఖ్యమైనట్టి మధ్యధరాసముద్రప్రాంతముపైని బ్రిటిషుఆధికారమును దెబ్బకొట్టి భగ్నముచేయుటకు చూచుచున్నాడు. ఈ రెండుప్రాంతాలలో బ్రిటిషు ఆధికారమును తొలగించినచో, ఈరాక్‌నుండి పెట్రోలు, తుర్కీ, ఈజిప్టులనుండి ప్రత్తిలభించుననియు, అంతేగాక వాటినితన మిత్రదేశాలతేక, సామంతదేశాల రేవులమీదుగా తీసికొనిపోవచ్చుననియు హిట్లరుయొక్క ఆశయని ఆమెరీగారుచెప్పిరి: అంతేగాక బ్రిటిషువారిముట్టడి అపుడు విచ్ఛిన్నమగును ఇండియాపైనను, బ్రిటిషు ఆఫ్రికాపైనను దాడిచేయుట హిట్లరుకు సులువుగానుండగలదు ఇదిహిట్లరుఆశ. అందుకై మధ్యధరాప్రాంతమునకును, సూయెజుప్రాంతమునకును సమీపగతుడగుటకై హిట్లరు రుమేనియా, బల్గేరియాల ఆక్రమణమునపేక్షించుచున్నాడు. కాబట్టి, "బ్రిటనుతోయుద్ధము పూర్తియై యుండక పోవచ్చునుగాని, దానిఫలితముమాత్రము తేల్చబడినట్లే ఇక సామ్రాజ్యముతో యుద్ధము వచ్చుచున్నది" అని ఆమెరీగారుచెప్పిరి. ఏట్లయినను తుదకు, పూర్వము నెపోలియన్ అన్నిచోట్లను విజయములనుపొందుచుపోయి వాటర్లూవద్ద బ్రిటిషువారిచే పరాజయము పొందినదానికంటె తొందరగానే హిట్లరుకు పరాజయమురాగలదని ఆమెరీగారు ధైర్యముతో చెప్పిరి ఈ యుద్ధము ముగిసినతర్వాత యూరోపులో అరాజకస్థితిని తొలగించి ఒకదేశము మరియొకదేశముతో పరస్పరసహకారము చేసికొనుచుండునట్లు వ్యవస్థను కల్పించవలెననియే బ్రిటిషువారి ఆశయమని ఆమెరీగారు చెప్పిరి.

మధ్యధరాసముద్రప్రాంతమునకు, సూయెజుప్రాంతమునను హిట్లరును ఓడించినతర్వాత బ్రిటిషువారు జర్మనీపై దండెత్తగలరని ఆమెరీగారుచెప్పిరి.

హైద్రాబాదు యుద్ధదాతలు

(హైదరాబాదు (దక్కన్), అక్టోబరు ౨౬ ఈక్రిందితంతీలు పరస్పరము నడిచినవి–

రైట్. ఆ. సర్ అక్బర్ హైదరీగారికి–

యుద్ధవిమానాలకై మరొకమారు హైద్రాబాదుప్రజలు ధనమిచ్చినందులకు మాకుచెప్పరాని ఆనందంకలిగింది. కష్టకాలంలో సహాయంచేసేవారు మిత్రాతిమిత్రులు. తమసహజమైన శ్రీ కో ఈకష్టకాలాన్నితరించి విజయంపొందిన కాలంలో మేము హైద్రాబాదు మిత్రత్వాన్ని మరిచిపోము.

బీవర్ బ్రూక్.

లార్డుబీవర్ బ్రూకుగారికి...

అందజ్ఞ విమాన శాఖా మంత్రిగారికి–

మీ పులకలుకలిగించే సందేశాన్నివిని హైద్రాబాదు ఇంకా ఎక్కువగా సహాయం చేయుటకు సన్నిద్ధముగాగలదు.

హైదరీ.

గాంధిమహాత్మునితో నెహ్రూగారి సంభాషణ

ఏడుగంటలకాలము

గాంధిమహాత్ముడు అత్యవసరముగా రమ్మని టెలిఫోనులో మాట్లాడి పిలుచుటచేపండిత జవహర్లాలు నెహ్రూగారు అక్టోబరు ౨౯ వ తేదినాడు సాయంకాలము అఖిలభారతకాంగ్రెసుపరిషత్తు కార్యాలయమందు విదేశాంగశాఖ కార్యదర్శియగు డాక్టర్ బాలకృష్ణకేస్కర్ గారిని వెంటబెట్టుకొని వర్ధాకుపోయిరి. అక్కడినుండి వారు సేవాగ్రామానికిపోయి అక్టోబరు 30 వ తేది యంతయు అచటనేగడపిరి. వారు ప్రస్తుతరాజకీయస్థితినిగూర్చి ఏడుగంటలసేపు మహాత్మునితో చర్చించిరి. ఏమిసంభాషించిరో చెప్పుటకై పత్రికల విలేఖరులు నెహ్రూగారినికోరగా నెహ్రూగారు అదంతయు గాంధిమహాత్ముని ఇష్టమనిచెప్పిరి

పురపాలకసంఘం

శ్రీధరనాయకు- ఉపాధ్యక్షుని యెన్నిక

హైదరాబాదు (దక్కన్), అజారు ౨౭ ౨౭అజార్ నాడు హైదరాబాదు పురపాలక సంఘసమావేశము జరిగెను పురపాలకసంఘానికి ఉపాధ్యక్షుని ఎన్నికలు రాజాధర్మకరణ్ బహద్దరుగారి అధ్యక్షతలో జరిగెను. శ్రీధరనాయకుగారును మౌల్వీ షాఅలంఖాన్ గారును అభ్యర్థులుగా నిలిచిరి. ౧౫ ఓట్లు మొదటివారికి ౧౪ ఓట్లు రెండవవారికివచ్చెను. అందుచేత శ్రీధరనాయకుగారు ఎన్నుకోనబడినట్లు నిర్ణయింప బడెను.

ఒక గోలీ ఎక్కడపోయెను?

ఈయెన్నికలు చాలా తమాషాగా జరిగెను. వచ్చినవారు ౩౦మంది సభ్యులట. ఓక పెట్టెను ప్రక్క కొట్టడీలో మర్మముగా పెట్టినారు. దానికిమూడు అరలు మూడురంధ్రాలు- ఒక్కొక్కరంధ్రముపైన (౧) శ్రీధరనాయకు (౨) మౌల్వీ షాఅలీఖాన్ (౩) తటస్థమహాశయులు అని వ్రాసి పెట్టినారు- వోట్లిచ్చే సభ్యులు అధ్యక్షుని బల్లపైనుండి ఒక్కొక్క గోలీ తీసుకొని యెవ్వరుచూడకుండా తనకిష్టమున్న రంధ్రములో వానినివిడిచి వాడు- తీరాఎంచి చూస్తే ౧౪ గోలీలు శ్రీధరనాయకురంధ్రపు అరలోను ౧౪ గోలీలు మౌల్వీగారిరంధ్రపు అరలోను ౧ గోలీ తటస్థునిరంధ్రములోని ఉండినవి- అన్నీ ఎంచితే ౨౯ మరి వోట్లిచ్చినవారు ౩౦మంది కదా! ఇంకొకటి యెక్కడ పోయెను?

దీనిపై పెద్దఆర్భాటాలుజరిగెను- ఇదెట్లు? అదెట్లు? ఇదితప్పు? మేమొప్పము- ఇదిమతపక్షపాతంగాఉంది ఇదంతాడల్లు- మళ్లీఎన్నిక జరుగవలెను- కాదుకాదు కోర్టుకెక్కి పరిష్కారంచేసికోవలెను అదేమిమాట- ఎట్లెట్లు? మళ్లీయెందుకు చేస్తారు- ఎవరోమహానుభావుడు గోలీ వేయకుండా కిక్కురుమనకుండాఉంటే ఈనాటకమంతా మళ్లీఆడవలసిందేనా, అని చెలరేగిన వాదప్రతివాదాలుజరిగెను- అధ్యక్షులు శాంతంగా అన్నీవినుచున్నారు తుదకు తీర్పుచెప్పిందేమంటే- "అయ్యా, ఈయెన్నికలు శాస్త్రోక్తంగా జరిగెను- తప్పిపోయినగోలీని వెదుకులాడే శ్రమమునకవసరంలేదు- శ్రీధరనాయకుగారే గెలిచినారు"

తర్వాత శ్రీధరనాయకుగారికి పూలహారాలు వేసినారు- పరస్పరస్తోత్రాలు ఆచారరీత్యా జరిగినవి. అధ్యక్షులవారి స్తోత్రాలన్నూ ఇంగ్లీషు ఉర్దూభాషలలో జరిగినవి-

డాక్టర్ సిద్ధిఖుగారికి నోబెల్ బహుమతి

సి. వి. రామన్ గారి ఖండనము

ఈఏడు ఆస్మానియావిద్యాపీఠపు ప్రొఫెసరుఅగు డాక్టర్ ఆర్. సిద్ధిఖుగారికి నోబెల్ బహుమతి ఇచ్చినారని ఇదివరకు ఒకవార్తవచ్చియుండెను కదా! సర్. సి వి. రామన్ గారు మదరాసులో గతవారముఉండినపుడు ఈవార్తను ఖండించినారు.

నోబెల్ బహుమతిని ఎవరికిచ్చినది నవంబరు ౧౦వ తేదినాడు ప్రకటింతురనివారనినారు, అసలుఈఏడు "ఫిజిక్సులో" నోబెల్ బహుమతిని ఎవరికిన్నిఇవ్వరట, రామన్ గారు నోబెల్ బహుమతిఇవ్వదగినవారని సూచించలేదట. ఒకవేళ ఏవరికైనాఆబహుమతినిచ్చినను భారతదేశీయుని కెవనికిగానిఅది రాదని రామన్ గారు చెప్పినారు

ఇపుడు ఈపొరపాటువార్త వ్యాపించుటకు కారణము చూడగా డాక్టర్ సిద్ధిఖుగారు వ్రాసినశిలపుస్తకమునుగూర్చి నేచరీ అనుపత్రికలో ప్రొఫెసరు మాక్ బారన్ గారు విమర్శ వ్రాసినారట. అదిఒకక్రొత్తపరిశోధనసంగతియనిభ్రమపడియుండవచ్చునట.

బహుమానాల క్యాలెండరు

హైదరాబాదు అజారు ౨౨

వైశ్రాయియొద్దనిధికిగాను ఒకక్యాలెండరు ౧౯౪౦ నుండి ౧౯౪౨ వరకుండునది సిద్ధమైనది. అదిచాలాఅందంగానున్నది. ప్రతికాపీ రెండురూపాయలకు ... క్యాలెండరులను ... కొనదలచినవారు హైదరాబాదు దుబగరం సెంట్రల్ బెంకులోపోయి కొనవచ్చును, అని తెలియచేయుచున్నారు.

నిజాంరాష్ట్ర వైశ్య మహాసభ

స్థాయిసంఘ సభ్యులకు విజ్ఞప్తి

సోదరులారా, గతపక్షదినములక్రిందట కరీంనగరుజిల్లా, జగిత్యాల కోపురస్థులు, ద్వితీయవైశ్యమహాసభను ఆహ్వానించుచుటుల, దక్కన్ వైశ్యపత్రికలో నేను చదివితిని, అట్టిఉత్సాహము చూపినవారికి వెంటనేస్థాయిసంఘసభ్యులు ఆలోచించుకొని అనుమతియిచ్చినయెడల కొంతబాధ్యత తీరును. గత రెండుసంవత్సరములనుండి స్థాయిసంఘమువారు ఒకటి రెండు సమావేశములకన్న యెక్కువగా యేమియు పనిజేయలేనందున, ఆహ్వానించిన మెదకుజిల్లావారు యేమియుజేయజాలకపోయిరి. మల్కాపురములోజరిగిన ఆంధ్రమహాసభను ఆహ్వానించిన బచ్చువెంకటేశ్వర గుప్తగారితో సంప్రదించగా స్థాయిసంఘ సభ్యులు తనను అనుసరించినచో మహాసభను జరుపుటకు యేమియు అభ్యంతరములేదని తెలవిచ్చిరి. కావున ఆలస్యముజేయక స్థాయిసంఘసభనుజరిపి, సంఘములోజరుగుచుండెడివిషయములపై చర్చించుకొని వైశ్యుల భావియేమిటో ఆలోచించుకొనుట చాలాఅవసరమని మనవి జేయుచున్నాను.

ఇట్లు
ఆల్లాడి వీరయ్యగుప్త
తిరుమలగిరి (దక్కన్)

బాలికల ఉన్నతపాఠశాల

(నారాయణగూడెం హైదరాబాదు దక్కన్)

పాఠశాల వసతిగృహములనిమిత్తము స్వంతమందిరములు నిర్మింపబడినవి. ప్రవేశోత్సవము నవంబరునెల రెండవవారమునజరుపుట కేర్పాటు చేయబడినది. ఈసందర్భమున కళావస్తుప్రదర్శనముగూడ జరుపుటకు నిశ్చయించబడినది. పాఠశాల వసతిగృహముయొక్క పాతవిద్యార్థినులు తమచేసిద్ధముచేయబడిన దినవస్తువులు దయయుంచి పంపి తోడ్పడవలెనని వాడుచున్నాము.

బీద హరిజన ధర్మ వివాహాలు

పై ధర్మవివాహములు ౧౩ నవంబరు ౧౯౪౦ విక్రమసం॥ కార్తీకశు॥౧౪ పగలు ౧౧½గంటలకు మకరలగ్నమందు సీతాఫల్ మండి, స్వయంప్రకాశ విలాసాశ్రమముప్రక్కన వివాహమండపములో గావింపబడును. హరిజనులు వేడినందున శికింద్రాబాదు కొంత పురజనులప్రోత్సాహమున మొదటి వివాహ కన్యకలకు వరులకు బీదహరిజను... వారివారి తలిదండ్రులు వచ్చి వారివారి వయస్సు ముందుగానే వారికిగాని వారికిగాని తెలిపి సమ్మతిపత్రములతోకూడ త్వరపడవలెను.

ఇట్లు
శ్రీ శ్రీ నాగేంద్రసరస్వతీ తుర్యాశ్రమ స్వామి శిష్యబృందము.
స్వయంప్రకాశ నిలాసాశ్రమము,
సీతాఫల్ మండి

వామన్ నాయకుగారి జయంతి

వీ. రామచంద్రరావుగారి సత్యాగ్రహము

వారి నిర్బంధము

దేశభక్త ధర్మవీర వామన్ నాయకుగారి వార్షిక జయంతి మొన్న ౨౦ అక్టోబరునాడు జరిగెను ఇదివరలో రెండేండ్లక్రిందట యీ వర్ధంతి సందర్భములో ప్రభుత్వమువారు ఊరేగింపునకాజ్ఞయియ్యనందున "హిందూసివిల్ లిబర్టీస్ సంఘము" అనుపేరుతో నొకసంఘమేర్పడి సత్యాగ్రహము తీవ్రముగాజరిపెను. ఈసంవత్సరముకూడా ఊరేగింపుతీయవలెనని ప్రకటించియుండినది పత్రికలుచదివేవారికి తెలియును. కాని యీసంవత్సరముకూడా ప్రభుత్వమువారు సెలవియ్యకపోయిరి. అందుచేత ఊరేగింపుతీరాసమయానికి ఆపివేయవలసివచ్చెను వేలకొలదిగా జనమువచ్చియుండిరి, వారి కందరికిని అత్యంతనిరాశకలిగెను. అటుపైవచ్చి వారితో గౌలీగూడ రామమందిరంలో సభజరిగెను. సభ్యులకు సివిల్ లిబర్టీసంఘ కార్యదర్శులైన వీ. రామచంద్రరావుగారు సుమారు ఒకటిన్నరగంటకాలము ఉర్దూలోను ఇంగ్లీషులోను ఉపన్యాసమిచ్చిరి.

సుమారు యెనిమిదిగంటలకు వామన్ నాయకుగారిపటానికి పూలహారములువేసి వందేమాతరం పాడినతర్వాత శ్రీయుత వీ. రామచంద్రరావుగారు ఉపన్యాసము ప్రారంభించిరి. ఆ ఉపన్యాసము (సి.ఐ.డి వారు) పోలీసువారును అప్రాంతము సదర్ ఆమీన్ అయిన సర్దార్ గుర్దిత్తును అక్కడవుండిరి జనులు సుమారు ౩౦౦౦ మందికిపైగాఉండిరి. రామమందిరమున్ను ఆవరణమున్ను ముందువీధియున్ను జనముచేత క్రిక్కిరిసిపోయెను. వీరిచ్చినఉపన్యాసములో కొన్ని వాక్యాలు చాలాఘాటుగాఉండినవని చెప్పుదురు. అందుక్రిందివి కొన్నిఅని వక్తృపత్రికలో వ్రాసినారు.

"మ. ఘ. వ. ప్రభువుగారివరకు తనధ్వనిని వినిపించేవిషయంలో ఆరమునాలా అధికప్రసంగంగా మాట్లాడినాడు- "యుద్ధానికి వ్యతిరేకంగాకూడా మాట్లాడినాడు-

"హిందువులకు వ్యతిరేకంగా...... .. ... చాలాక్రూరంగా దినదినప్రతిర్థమానముగు ఉద్రేకముతోను ప్రతీకారము (బద్లా) తీసుకొనుపట్లుదలతోను దౌర్జన్యము జరుగుచున్నది-

"ఈరాష్ట్రములో ఈరెండేండ్లనుండి అంధకారబంధురమైపోయినది-

"హిందూమతానికి, హిందువుల భాషలకు, హిందువులసంస్కృతికి, వ్యతిరేకంగా దాపుదాపుగా నిరోధాలుసిద్ధముచేయబడినవి-

"వీటిఅన్నింటిపైన ఒకక్రొత్త ఆయుధము "గుండాతనము" అనునట్టిది కట్టుదిట్టాలతో ప్రయోగింపబడుచున్నది-

"ప్రభుత్వాధికారులు ఈ గుండాతనానికి మార్గదర్శకులైయున్నారు- హిందూజాతిని భీభత్సముచేసి భయపెట్టి వారిలోని పౌరుషత్వమును ధ్వంసముచెయుట కీపనులచేయుచున్నారు-

"ఈఉపన్యాసంలో బిదర, ఆసిఫాబాదులోని బాబెర్ఝరి, నాందేడు, మెదకేడు, జగిత్యాల్, విజాపూరు, గురుమ్కుల్, యాద్గీర్, ఉస్మానాబాదు, వరంగల్, నారాయణపేట- ఈస్థలాలలో జరిగిన ఘోరాలనుగురించి రావుగారు ఉపన్యసించిరి-

"ఇవన్నీ హిందువులకువ్యతిరేకంగా గుండాతనముతోకూడిన కలహాలు-

"ఆర్యసమాజవిషయంలోకూడా చాలచర్చించినారు-

"న్యాయస్థానములోనున్న వ్యవహారాల విషయమై చాలావిమర్శించినారు-

"ఇదేఉపన్యాసాన్ని రేపుసాయంత్రం హష్మత్ గంజిలో ఇవ్వుచున్నాను-" అని రామచంద్రరావుగారు ముగించిరి-

ఈవిధంగా ఉపన్యాసమిచ్చి బయటికి వచ్చినంతనే పోలీసువారు అతన్ని పట్టుకున్నారు- ఆసమయంలో రామచంద్రరావుగారిట్లు ప్రకటించినారు- "నాతర్వాత ఇతరు లెవ్వరున్నూ సత్యాగ్రహంచేయగూడదు- ప్రత్యేక పరిస్థితులలోతప్ప ఎవ్వరున్నూ తన్ను అనుసరించకూడదు"

హిందూ ప్రజామండలి

సానుభూతిసభ

హైదరబాదు (దక్కన్), అక్టోబరు ౨౫

హైదరాబాదు సంస్థానహిందూ ప్రజామండలికేంద్రసమితియొక్కసభ అక్టోబరు ౨౪వ తారీకునాడు అంబాదాస్ రావు అధ్యక్షతన జరిగెను. ఈక్రిందితీర్మానము సర్వసమ్మతిచె అంగీకరించబడినది.

"హైదరాబాదు సంస్థానప్రజామండలి బలపూర్వకముగా నాందేడ్, బైజాపూరు హిందువులపైజరిగిన అత్యాచారములను నిరసించును మరియు వారిధనహాని, ప్రాణహాని, మానహానికొరకై హృదయపూర్వకమైన సానుభూతి వెల్లడించును.

మండలి, సంస్థానమందలి హిందువుల ధనహాని మానహాని ప్రాణహాని దినదినముఅధికముగు చున్నందుకు దుఃఖించుచున్నది"

హిందూకాన్ఫరెన్సు ఆయవ్యయములు

౨౪ అక్టోబరునాడు జరిగినహిందూకాన్ఫరెన్సుయొక్క ఆహ్వానసంఘసభలో పైకాన్ఫరెన్సు లెక్కలుసరియని ఎల్లరుసభ్యులు ఒప్పుకొనిరి. అవి హిందువులకు తెలియజేయుటకై ప్రకటింపబడుచున్నవి.

ఆదాయము	వ్యయము
౪౪౧౪-౧౧-౪ మొత్తం	౪౨౦౮-౧౦-౪ మొత్తం

సుందరభవనము,
గౌలిగూడ
తా॥ ౨౫ అక్టోబరు ౧౯౪౦ } జనరల్ సెక్రెటరీ

భూపరాధీనశాసనం

రాష్ట్రమంతటను-జాగీరు సర్ఫెఖాసులలోను ప్రవేశపెట్టబడింది

ప్రభుత్వమువారిట్లు ప్రకటించినారు:

౧ వ తై ౧౩౫౦ ఫసలీనుండి మొత్తంహైద్రాబాదురాష్ట్రములో అనగాఖాల్సా, జాగీరిఇలాకా, సంస్థాన్ పాయిగా, సర్ఫెఖాసు, అన్నిప్రాంతాలలోను భూపరాధీనశాసనము (ఇంతెఖాలె ఆరాజీ)ప్రవేశపెట్టబడుచున్నది,

గ్రామపునర్నిర్మాణము

హైదరాబాదు అజారు ౨౧

హైద్రాబాదుగ్రామ పునర్నిర్మాణసంఘమువారు ౧౯౪౧ సంవత్సరానికిగాను ఈక్రిందికార్యక్రమాలను ఏర్పాటుచేసుకున్నారు.

ఈక్రింది విషయాలపై ముల్కీ-భాషలలో లఘుపుస్తకాలు ముద్రింపబడును.

1. సంస్థానములోని భూగుణములు.
2. నానావిధములగు ఎరువులఉత్పత్తి
3. పంటలతెగుళ్లు వాటిచికిత్స
4. గడ్డిచొప్ప వృద్ధిచేయువిధాలు
5. పశువ్యాధిరోగాలు వాటిచికిత్సలు

౬ ప్రతిగ్రామంలో ఒకబడిస్థాపించి అవిద్యను ధ్వంసంచేయుట.

౭ నగరవాసులకు గ్రామజనులగతిని తెలుపుటకై నెలనెలకు సభలుచేయుట.

౮ రాష్ట్రమంతటను ౧౯౪౧ సంవత్సరం జనవరి మొదటివారం "విద్యావారం"అనుఉత్సవం చేయించుటే

శ్రీబిరారు యువరాజుగారికి

గౌరవబిరుదములు

హైదరాబాదు దక్కన్, అజారు ౨౧

ఘ.వ. బిరారు యువరాజులుంగారికి ఉస్మానియా విద్యాపీఠంవారు ౧౧ నవంబరునాడు "డాక్టరు" (ఎల్.ఎల్.డి) బిరుదము ఇచ్చుచున్నారు. నవంబరు తుదివారము ఆలీఘర్ విద్యాపీఠమువారున్ను అట్టిబిరుదాన్నే సమర్పించుకొనుచున్నారు.

ఖాక్సారు మహాసభ

రాయచూరు

రాయచూరుజిల్లా ఖాక్సారుల మొదటిసంవత్సరమహాసభ నవంబరు ౯వ తేదీ ఎమీర్ అహ్మద్ సిద్దికీ అధ్యక్షతలో జరుగును- ఆసందర్భములో నానాప్రాంతాలనుండి ఖాక్సారు నాయకులు హాకిములు, ఆలాలు, సాలార్లు, మున్నగుఖాక్సారు మిలిటరీఅధికారులు పాల్గొని ఉపన్యాసముచేయనున్నారు అందులో ముఖ్యులెవరనగా-

(౧) నవాబ్ బహద్దురుయార్జంగు బహద్దరుగారు-ఖాయదెమిల్లత్

(౨) సరిహద్దు యొక్కయు కాశ్మీరు యొక్కయు ఖాక్సార్ల హాకిము అలాగారున్ను, తదితర నాయకులున్నూ రానున్నారు-

ముస్లిం యూత్ లీగ్- రాయచూరు

రాయచూరులో కేవలంఖాక్సారు ఉద్యమమే కాక ముస్లిము నౌజవాన్ కూడా ఎర్పడింది- దాని మొదటి వార్షికోత్సవము ౧౦వ తేదినాడు గుల్బర్గా ముస్లింనౌజవాన్ లీగు కార్యదర్శియగు మహమ్మదు అబ్దుర్రహీంగారి అధ్యక్షతలో జరుగును-

హరిజనుల మంచినీటి వసతికై ఉపవాస దీక్ష

మాత్ అను గ్రామములో ౩౦౦ [illegible] ముసల్మానుల ఇండ్లును, ౨౦౦ సవర్ణహిందువులు మున్నగువారియిండ్లును గలవు. ఆ గ్రామములో చాలభాగము సర్దార్ [illegible] గారిది. ఇకిలవారు హరిజనులు అన్ని తిగిలను రిచెని సమానముగ చేదిన కోట తమకొక బావిని నిర్మించుకొనుటకు అనుమతినొసగిరి. ఈ ప్రదేశములో హరిజనులకు కావలసినమంచినీరు దొరకుట చాలాకష్టముగ మున్నది. స్త్రీలుచేమవారలోకయ సాధారణముగా కొంతగౌరవాధిక్యసూచకముగు నంతదూరమునుండి వారలపాత్రలలో నీరు పోయుచుండురు. ఇందుకై ఆహరిజనులు పాంశేరో, అర్ధసేరో గింజలనిత్తురు. ఆబావిని నిర్మాణము దాదాపు నాలుగునెలల క్రిందట ప్రారంభముచేయబడియుండెను. కాని సవర్ణహిందువులును, ముసల్మానులును దాని నిర్మాణమును పట్టుదలతో ఆటంకపరచుటచే, దాని నాపవలసివచ్చెను. పంజాబు నాయకులును, హరిజనసేవకసంఘమును మంచిమాటలతో ఎంతయత్నించినను హరిజనులకు అనుకూల మేమియు కలుగలేదు.

పోయిన సెప్టెంబరునెల ౨౨ వతేది భగత్ ఫుల్ సింగుగారు ఆగ్రామమునకుపోయి ప్రతికూలురను పరిమైనకారణము లుచెప్పి ఒప్పించుటకు తనశక్తికొలది యత్నించెను. దాక్షిణ్యముచూపుటకై ఆయనచేసి ప్రార్థనలుకూడ పెడచెవిని పెట్టబడెను. అందుపై ఆయనఅవసరమైనచో ఆమరణాంతము ఉపవాసముచేయుటకు నిశ్చయించుకొనెను. ఉపవాసపు నాలుగవరోజుననే ఆయనను బలాత్కారముగ ఆగ్రామమునుండితీసికొనిపోయిరి. అయినను ఆయన ఒకపొరుగూరిలో ఉపవాసమునుసాగించెను. అక్కడకు ఆగ్రామజనులు వారినాదరించిరి. ఈ ఉపవాసపు ౧౧వ దినమున ఫుల్ సింగునుచూచిన శ్రీవియోగిహరిగారు, అయనముఖము ఆనందముతో శోభించుచుండెననియు, కోపలక్షణముగాని, ద్వేషలక్షణముగాని, అయినముఖముపై లేశముగాననియు చెప్పినారు. ఆఉపవాసము దృఢమైన ధార్మికవిశ్వాసముచే ప్రేరితమైయుండెను. ఫుల్ సింగుతనయందు సానుభూతిగలవారు రంగా అను, ఇతరులను ప్రేమతో ఆకర్షించుకొనినచో, తామందరము ఏకోదరులవలె భావించుకొనుచుండగలరనిచెప్పెను, కోపముతో నెవరును మా గ్రామానికిపోరాదనిచెప్పెను, అక్కడికిపోవునపు డెవరునుగాని ఎట్టిఆయుధములనుగాని తీసికొనిపోరాదు. ఒక్కకర్రనుకూడ తీసుకొనిపోరాదు. ౧౮ ఏండ్లవయస్సుకు పైబడినవారు మాత్రమే అక్కడికిపోవుటమంచిది. కరినము గామాట్లాడరాదు. ఈవిధముగానున్ననేగాని, తనకును ఈఆశాంతికాలములో చాలముఖ్యమైన వివిధవర్గాలమైత్రికిని సహాయము కలుగజాలదని ఆయనతెలిపెను. ఈవిషమపరీక్షనుండి భగవంతుడు తనను కాపాడగలడని ఆయనవిశ్వసించియుండెను.

తుదకు ఆయన అమ్మతవిశ్వాసమే ఆయనను కాపాడెను. ప్రతికూలురు [illegible] లకరిగెను, ఇంకను మిగిలియున్నబావిపనికి అనుమతిలభించెను. ఫుల్ సింగును ఒకడోలీలో మాత్ గ్రామానికి తీసికొనిపోయిరి అక్కడ ఆయన ఉపవాస విసర్జనముచేసెను. ఆయనను వెంటగొట్టుటకు సహాయపడిన ముసల్మానులలోనొకరు నారింజపండురసమునీయగా, దానిని త్రాగి ఆయనదీక్షను విసర్జించెను. శాంతము కోపమునెట్లు జయించగలదో దీనివల్ల తెలియుచున్నది. ఫుల్ సింగు ఇపుడు హరిజనులు నీరుచేదుకొనిపోవువిషయమునగల ఆటంకమును సంపూర్ణముగా తొలగించుటకై గ్రామజనులను ప్రోత్సహించును. ఆయనప్రోత్సాహము ఫలించుగాక!

పూర్వచరిత్ర

ఫుల్ సింగు ఇదివరకు పట్వారి. రోహతక్ జిల్లాలో ఒక గ్రామములో నుండువాడు. ఇతరవంటి అనేక అధికారులవలెనే అయన లంచాలుతీసికొనుచుండెను. తుదకు ఆయన స్వామి శ్రద్ధానందగారి శిష్యుడయ్యెను. అప్పుడు ఆయన ఇకమీద నిట్టిపనులు చేయనని శపథముచేసి, తన ఉద్యోగమును వదలిపెట్టెను. రాజీనామా నిచ్చినతర్వాత ఆయన తనఆస్తినంతయుఅమ్మి ఎవరికియివ్వవలసినదానిని వారి కిచ్చివేసెను. దాని మొత్తము రూ ౫౦౦౦లు. తానుతన్నినదానితోపాటు [illegible] దరకని ఆయన బహిరంగముగా తెలిపెను. భగత్ గారు తనజిల్లాలో ఒక గ్రామములో [illegible] నడుపుచున్నారు. ఆయన [illegible]

(హరిజన్)

దేశపరిశ్రమాభివృద్ధిచే దేశసౌభాగ్యము

దేశరక్షణనియమావళి క్రిందచర్యలు

దేశపటములు జప్తుచేయబడుట

అలహాబాదులో పోలీసులు ప్రభుత్వమువారి యాజ్ఞచే పుస్తకవిక్రేతలనుండి అనేకదేశపటములను, భూగోళశాస్త్రపుస్తకములను జప్తుచేసికొనిపోయిరి. ఈఆజ్ఞ ప్రకారము [illegible] ఒక [illegible] పటములను [illegible] జప్తుచేసినట్లు తెలియుచున్నది. అనేకటముపుస్తకములలో ఉన్న అటువంటి పుస్తకములన్నిటిని తీసికొనిపోయినారు. పెద్దలెక్కన ప్రకటించిన నగరపటములనన్నిటినికూడ పోలీసులు తీసికొనిపోయినారు. [illegible] ఏ రైల్వేస్టేషనునుండిగాని మైళ్ళు ౫౦ మైళ్ళ దూరములోగానుండేది నగరపట్టణముల పటములన్నియు జప్తుచేయబడినవి. ఇట్లు పుస్తకాలను జప్తుచేసినందుకై పుస్తకములమ్మువారికి నష్టపరిహారము నిచ్చుదురో లేదో తెలియదు. ప్రభుత్వాజ్ఞచే అనేకమగు ఆట్లాసులుకూడ జప్తుఅగుచున్నవి, అందువల్ల, అనగా ప్రభుత్వాజ్ఞ ప్రభుత్వనిద్యాశాఖవారిచే నిర్ణయించబడిన భూగోళగ్రంథములకు అట్లాసులకుకూడ బాధకముగానుండుటచేత, పుస్తకవ్యాపారస్థులు విద్యాశాఖాధికారి సలహాను పొందవచ్చును.

పత్రికలకు క్రొత్తసంకెలలు

దేశరక్షణనియమావళిలో మరియొక క్రొత్తనియమము చేర్చబడినది. బ్రిటిషుయిండియా రక్షణకొరకుగాని, ప్రజలక్షేమముకొరకుగాని, ప్రజలు శాసనవిధేయులైయుండునట్లు కాపాడుటకొఱకుగాని, యుద్ధమును సరిగాసాగించుటకొఱకుగాని ఇండియాప్రభుత్వమువారుగాని, రాష్ట్రప్రభుత్వమువారుగాని ఏవిషయమును గురించినట్టి సమాచారమునుగాని పత్రికలలో ప్రచురించుటకుముందు అపత్రికలయొక్క సంపాదకులుగాని ముద్రాపకులు, ప్రకాశకర్తలుగాని దానిని తమచే నిర్దిష్టుడైన అధికారికి పరిశీలనకై పంపవలసినదని ఆజ్ఞాపించవచ్చును. అట్టివిషయమునుపుస్తకము ముద్రించువిషయమునగాని, ముద్రించువిషయమునైగాని, లేక ముద్రణయంత్రమును వాడుకొనువిషయమునగాని కొన్నినియమములను విధించవచ్చును.

యుద్ధ పతికూల సమాచారాల ప్రచురణ నిషేధము

ఇండియా ప్రభుత్వమువారు భారతదేశరక్షణ నియమాలలో ౩౫- నియమంతో గల ఉపనియమంలోని [illegible] వాక్యములవల్ల తమకుగల అధికారాలననుసరించి క్రొత్తఆజ్ఞనొకదానిని జారీచేసినారు. అందువల్ల బ్రిటిషిండియాలో ఏపత్రికలోగాని యుద్ధమునువిజయవంతముగా సాగించుటకు ప్రాతికూల్యమును [illegible] చేయుటవంటి సమాచారములను ప్రకటించుట నిషిద్ధమైనది. [illegible] యుద్ధమునందు ప్రాతికూల్యమును ప్రచారము చేయుటకై జరిగేసభలను, ఉపన్యాసాలను గురించిన సమాచారమునుకూడ ప్రకటించుటనిషిద్ధము. [illegible] ప్రభుత్వాలుగాని, [illegible] ప్రభుత్వముగాని [illegible] ప్రకటనార్థము పంపినవి [illegible] ప్రకటింపవచ్చునుగాని [illegible] "హరిజన్" పత్రిక ఆపివేసినందుకు విచారము

భారతదేశరక్షణనియమాల ప్రయోగమువల్ల [illegible] "హరిజన్" [illegible] గాంధిమహాత్మునకు [illegible] కాగ్రెసువారికిని, తదితరులకును చాలకష్టము కలిగినది. [illegible] ప్రభుత్వమువారు ఈవిధము [illegible]

[illegible] భారతదేశంలో పత్రికాస్వాతంత్ర్యాన్ని నిరోధింపబూనుచున్నట్లే ఉన్నదనివారు తలచుచున్నారు. బ్రిటనులో పత్రికలకు ఇట్లుఉండలేదు. ఇపుడుపత్రికల స్వాతంత్ర్యమును ఆటంకపరచుటచే దేశములో ఇన్నాళ్లుగా పత్రికలచేపోషితమైన జాతీయభావము అణగగలదని వారలతలంపు. ఇంతవరకు భారతదేశంలో భావస్వాతంత్ర్యము గలపత్రికవిధిగాని యుద్ధమును విజయవంతముగాసాగించుటకు ఆటంకము కల్గించువ్రాతలను వ్రాయలేదు.

సోదాలు, జప్తులు, అరెస్టులు; శిక్షలు

కలకత్తాలో స్పెషల్ బ్రాంచిపోలీసులు "ఫార్వర్డ్ బ్లాక్" కార్యాలయమును రెండుగంటలసేపుసోదాచేసి అనేకలేఖలను, అపంస్థలో సభ్యులపేర్లుగల పట్టికనుజప్తుచేసుకొనిపోయిరి. అసోదా జరుగుచుండగా అచట అఖిలభారత ఫార్వర్డ్ బ్లాకు అధ్యక్షుడగు సర్దార్ శార్దూల్ సింగ్ కావిషేర్ గారి ఆధ్యక్షతన కాంగ్రెసువాదులు, ఫార్వర్డ్ బ్లాకు సేవకులును కలిసిన సమావేశమొకటి జరుగుచుండెను.

ఢిల్లీలో ఛివాని వ్యాపారముచేయువారును, అఖిలభారత ఫార్వర్డ్ బ్లాకు కార్యదర్శియునైనశంకరలాలు, హిందూ [illegible] (శంకరలాలు) ను [illegible] కలకత్తాలో అరెస్టుచేసి అరవతే [illegible] తెచ్చిప్రధానరాజధానిలో [illegible] పెట్టిరి.

శంకరలాలున్ను, లక్ష్మీప్రసాదశర్మ అనువారున్ను జపానుకువెళ్లి, గతజూలైలో తిరిగివచ్చిరి. [illegible] వారికంగిలో [illegible] వారిపాసుపోర్టులు సరియైనవి కావనిన్ని, తప్పువిధముగా [illegible] తప్పుడుధ్రువపత్రాలుడెనవనిన్ని తేలినట్లు [illegible] తెలిపిరి.

లక్ష్మీప్రసాదశర్మ బెయిలుగా జపానువెళ్లెను. [illegible] సంగతి శంకరలాలు [illegible] కె. యూసఫ్. వారి [illegible] గా [illegible] తెలియపరచినారు. మేజిస్ట్రేటు అతనిని జమానతుపై వదలినారు.

బ్రిటను జర్మనీలయుద్ధము

బ్రిటనుపై జర్మనువిమానాలదాడులు అక్టోబరు ౨౨వ తేదినుండి ౨౫వ తేదివరకు అంత తీవ్రముగా లేవు. జర్మనులుఆక్రమించియున్న ప్రదేశాలలో ఇటాలీయులేర్పరచుకొన్న ఆశ్రయాలనుండి ఇటాలీయా విమానాలు (బాంబరులు) కొన్ని అక్టోబరు ౨౫వ తేదిరాత్రి దాడిలో బ్రిటనుతూర్పుసముద్రతీరమున నుండుఓడరేవులపై బాంబులనువేసినవి. ఇటాలీయ విమానాలు బ్రిటనుపైదాడిచేయుటకిదియే ప్రథమము.

అక్టోబరు ౨౫వ తేదినాటిదాడిలో ౭ జర్మనువిమానాలు, ౬ బ్రిటిషువిమానాలు పోయినవి. ౧౫వతేదినాటి దాడిలో ౧౭ జర్మనువిమానాలు ౪ బ్రిటిషువిమానాలుపోయినవి.

ఈదాడులు ౨౧, ౨౨, ౨౩, ౨౪ తేదిలలో చెప్పదగినవి లేకుండెను. కాని ౨౬వ తేదినాడు ఇరుపదేసి. ఏబదేసివిమానాలు ౧౦ ప్రులుగుంపులు గాదాడిజరిపెను.

౧౮వ తేదిరాత్రిదాడిలో మిడ్లెండ్సులో ఒక పట్టణమందు బాంబులచేమంటలులేచి వస్తువులఆస్తులు, పబ్లికుభవనములుపాడయ్యెను. ౨౫వ తేదిపగలు దాడిలో లండనునగరములో కొన్నియిండ్లుపాడయ్యెను. కొందరుమరణించిరి. పెద్దపెద్దలుదుబాంబుపడుటవల్ల ఒకట్రాంబడిపలిగిపోయెను మరికొలుగుచాలాచెడెను వాటికిసమీపములో నుండిన బస్సులకిటికీలు పగిలిపోయెను, కాబోలు తూలెను.

జర్మనీపై బ్రిటిషు విమానాలు

జర్మనీపైనను, జర్మనీఆక్రమించినప్రదేశాలపైనను బ్రిటిషువిమానాలదాడులు మాత్రముతీవ్రముగా జరుగుచున్నవి. అక్టోబరు ౧౭వ తేదిరాత్రి మాత్రము వాతావరణము సరిగాలేనందువల్ల బ్రిటిషువిమానాలకుఆటంకముకలిగెను, ప్రతిరోజు దాడులలో బర్లినునగరముపైకూడ బాంబులువేయబడినవి.

అక్టోబరు ౨౧వ తేదిరాత్రి హాంబర్గులో క్రొత్తగానిర్మించబడుచుండిన ఓడలపై బాంబులువేయబడెను ౨౫వ తేదిరాత్రి శత్రువులకు సామగ్రిగొనిపోవుచుండిన రెండుఓడలు ఉత్తరసముద్రంలోనుండగా వాటిపై బాంబులువేయబడెను. ఈ దాడులనుండి ఒకబ్రిటిషు విమానము తిరిగిరాలేదు. ౨౪వ తేది దాడినుండికూడ ఒకబ్రిటిషు విమానముతిరిగిరాలేదు.

ఫ్రెంచిప్రజలకు బ్రిటిషు సార్వభౌముని సందేశము

బ్రిటిషుసార్వభౌముడు ఫ్రెంచిప్రజలకు ఈ క్రిందిరీతిగ సందేశమునంపించినారని తెలియుచున్నది:—

“ఫ్రెంచిప్రజలయెడ మేమాఅభిమానపూరితులమైయున్నాము. మిత్రమండలి రాజ్యాలకు విజయముతప్పకచేకూరునను దృఢవిశ్వాసముతో నున్నాము. ఈవిజయమును సాధించుటలో ఫ్రాన్సుకూడ శ్రద్ధకలదైయుండవలెనని కోరుచున్నాము.”

ప్రకటన

ఇందువల్ల సర్వజనులకు తెలియచేయుట యేమనగా మహబూబునగరము మక్తల్, పర్గి. మరియు నాగర్ కర్నూలు తాలూకాలలో ప్లేగుజాడ్యము వ్యాపించినందున, ప్రభుత్వవైద్య శాఖాధికారుల సూచనల ప్రకారము, ఈసంవత్సరము శ్రీకురుమూర్తి స్వామివారిజాతర స్థానికులతోనే జరుపబడును. కనుక పూజలు వగైరాలకువచ్చు యాత్రికులు జాతరకువచ్చు శ్రమకులోనుకాకూడదు జాతరలోనికి రానివ్వకుండచేయుటకై ముఖ్యమైన కట్టుదిట్టములు చేయబడినవి.

ఇట్లు

మానిక్యప్రసాదు

తాలూకా్దార్

అమరచింత

సింధురాష్ట్రములో అరాజకస్థితి

విస్మయకర హత్యా ప్రయత్న పరంపర

సింధురాష్ట్రములో హిందువులను హత్యచేయుప్రయత్నములు పరంపరగా జరుగుచుండుట ఆశ్చర్యకరముగనున్నవి

అక్టోబరు ౨౧వ తేదినాటి మధ్యాహ్నము కరాచిలో కాస్మాపాలిటన్ హవుసింగ్ సొసైటి యొక్క కార్యాలయముపై ఎవరో ఆహవుసింగ్ కాలనీనివాసులను బెదరించుటకుకాబోలు రివాల్వరుగుండ్లను ప్రయోగించిరి. ఆసొసైటీ అధ్యక్షుడును ఇపుడుసింధుమంత్రివర్గమందొక మంత్రియునగు నిహాల్చందుసువక్‌రానిగారు ఈ భవనములో నివాసముందురు. ఈ సంగతి తెలిసి పోలీసువారువచ్చి కాల్చివేయబడినతోటాలను తీసికొనిపోయిరి. అంతకుపూర్వము రెండురోజులకూడ ఈచోటుపైననే విడివిడగాగుండ్లు కాల్చబడియుండెనట.

సుక్కూరు గ్రామపు దోపిడి

అక్టోబరు ౨౧వ తేదినాడే ౧౨మంది బందిపోటుదొంగలు సుక్కూరుజిల్లాలోని ఘోట్కి తాలూకాలో జహాన్పూరులో ఒకపోలీసు రాణాపైబడిరి, ఇద్దరుపోలీసులకు గాయాలయ్యెను. తర్వాత ఏడుమందిగ్రామస్థులనుచంపి దగ్గర అడవిలోనికి పారిపోయిరి. వారి వెంట పోలీసులును తరుముకొనుచుపోయిరి.

సావర్కరుగారికి గవర్నరు జవాబు

ఈవిధముగా ఇటీవల సింధురాష్ట్రమందు జరిగిన ఘోరములనుగూర్చి వీర సావర్కరు గారు గవర్నరుగారికి వ్రాసికొని, గవర్నరుగారు తమ అసాధరణాధికారముల నుపయోగించి అరాజక పరిస్థితులను తొలగించవలసినదని సావర్కరుగారు ప్రార్థించినారు. అందుకు సమాధానముగ గవర్నరుగారు రాష్ట్రశాంతికై చర్యలు గైకొనబడుచున్నవని సావర్కరుగారికి తెలియజేసినారు.

ఇటీవల కరాచి ప్రస్తిసంఘముయొక్క బోర్డువారు సమావేశమై ప్రస్తుతఅరాజకస్థితి వ్యాపారమునాగుటకు ఆటంకముగానున్నది కాబట్టి సింధుగవర్నరుగారే సర్వాధికారములను వహించి పరిపాలన సాగించవలసినదని తీర్మానమును చేసినారు.

కాంగ్రెసు సభ్యుల, జాతీయ ముసల్మానుల సంఘటన

సింధురాష్ట్రములో అరాజకపరిస్థితులను తొలగించుటకొఱకు కృషిచేయుటకై సింధురాష్ట్రపు శాసనసభయగు అసెంబ్లీలోని కాంగ్రెసు పార్టీసభ్యులును, జాతీయముసల్మానులును ఒకటి కావలసినదని— ఆ రాష్ట్రమందు హైదరాబాదు నగరమందు డాక్టర్ చోయితరాం గారి అధ్యక్షత క్రింద కాంగ్రెసు కమిటీవారు ఏర్పాటు చేసినసభలో ఉపన్యసించుచు, అఖిలభారత అజాదు ముసల్మానుమహాసభ అధ్యక్షులగు ఖాన్ బహద్దరు అల్లాబక్షుగారు నుడివిరి. ఈసూచనను సింధు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీనాయకుడగు సిధ్వాగారు అంగీకరించిరట. అల్లాబక్షుగారు కరాచిలో ఈసూచనయొక్క విశేషములను తెల్పునురట.

సింధురాష్ట్ర ముస్లింలీగు సభ

పైసభ రాబోవుడిసెంబరు ౧౫,౧౬ ౧౭వ తేదులలో జరుగగలదు. ఆసభవారు సింధురాష్ట్రంలో అరాజకస్థితిని తొలగించుమార్గమును గురించియు, ఆరాష్ట్రంలో, ముస్లింలీగును బలపరచు విధమునుగురించియు ఆలోచించెదరట.

గవర్నరుతో హిందూనాయకుల సంభాషణ

సింధు హిందూమహాసభ అధ్యక్షుడును, అఖిలభారత హిందూమహాసభ కార్యసంఘసభ్యుడునగు విరుమాల్ బేగరాజాగారు అక్టోబరు ౨౫వ తేదినాడు సింధురాష్ట్రములో హిందువులపై హత్యాప్రయత్నాల పరంపరనుగూర్చి గవర్నరుగారిదర్శించి సంభాషించిరి. తర్వాత వారు “డెయిలీగెజెట్” పత్రిక ప్రతినిధితో ముచ్చటించుచు తాముగవర్నరుగారితో సింధు అసెంబ్లీలోని హిందూసభ్యులు ఇపుడు మంత్రివర్గమందున్న హిందూసభ్యులను చాలించుకొని రమ్మనదలచి ఆలోచించుచున్నారని చెప్పినారనిరి. గవర్నరుగారు ఆదిమంచిదిగాదనియును, అట్టిసహాయ నిరాకరణచే హిందువుల కెట్టిప్రయోజనముగాని ఉండదనియు చెప్పిరట. గవర్నరుఇప్పుడు ఆరాజకస్థితినిగూర్చి చాలశ్రద్ధతో ఆలోచించుచున్నారనియు, ఈ అరాజకస్థితిచే బాధితులైనవారిని రక్షించుటకు ఆవసరమైన అన్నిచర్యలను గైకొనగలరని తనకు నమ్మకముకుదిరినదనియు బేగరాజుగారు చెప్పినారు.

సింధు ముస్లింలీగు అధ్యక్షుని ఖండన

సింధు ముస్లింలీగుఅధ్యక్షుడగు సర్ అబ్దుల్లా హరూనుగారు సుక్కూరుజిల్లాలోని జహాన్పూరుగ్రామములో అక్టోబరు౨౧వ తేదినాడు జరిగిన హత్యలు నింద్యములనుచు నొకప్రకటనను ముసల్మానులపక్షమున అక్టోబరు౨౫వ తేదినాడు ప్రకటించినారు. ఇట్టిహత్యల మూలకారణములను కనుగొని వాటిని మరలతలయెత్తకుండ తొలగించవలసినఅవసరమును ఉభయ మతములవారలును గమనించవలెనని వారు ప్రకటనలో సూచించినారు.

మరికొన్ని హత్యావివరాలు

జహాన్పూరు హత్యలగావించినవారిలో అనేకరు క్రిస్కకనుండే ఒకసంస్థానానికి జేరినవారలట జహాన్పూరులో హత్యల అనంతరము ... జెకోబాబాదుజిల్లాలో కాష్మోరుతాలూకా ... బాదానిలో ఒకగ్రామస్థుని చంపిరట

—

భాగ్యవంతులు గండు

నిజాంరాష్ట్రమున ప్రకటింపబడు ఏకైక వ్యవసాయసంచిక

హైదరాబాదు ఫార్మర్

ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూభాషలలో కలిసి ప్రకటింపబడును

దీనికి చందాదారులై

వ్యవసాయాభివృద్ధికి, పైరులకు క్రిములు చీడలు, పురుగులబాధలనుండి రక్షించుకొనుమార్గముల తెలుసుకొనుచు, ఎక్కువదిగుబడిని సంపాదించుటకు ఎట్టివ్యవసాయపద్ధతుల నవలంబించవలయునో, ఎట్టివిత్తనము లుపయోగించవలయునో తెలుసుకొనుడు.

హైదరాబాదు ఫార్మరు

తమకు యీవిషయముల నన్నింటిని విశదపరచగలదు

యీవిషయ పరిజ్ఞానము తమకు ఐశ్వర్యముచేకూర్చును

సంవత్సరముచందా హాలిక్కా 3/- మాత్రమే. వి.పి. ఛార్జీలుతోకు. ఎసోసియేషన్ సభ్యులకు యీ సంచిక ఉచితము సభ్యత్వచందా సంవత్సరమునకు రు 5/- మాత్రమే.

యీరోజే యీక్రింది విలాసమునకు వ్రాయుడు:-

గౌరవకార్యదర్శి,

హైదరాబాదు ఫార్మింగ్ ఎసోసియేషన్

మ.ఘు.వ. నిజాంప్రభుత్వ వ్యవసాయశాఖ, హైదర్‌గూడ, హైదరాబాదు-ద.

వినోబాగారి అరెస్టునుగూర్చి గాంధీజీ అభిప్రాయము

ప్రజాభిప్రాయము తెలిసికొనవలెను

వర్ధా, అక్టోబరు ౨౨

గాంధిమహాత్ముడు పత్రికలకు ఈక్రింది ప్రకటనను ఇచ్చినారు

వినోబాగారు దేశరక్షణ ... తర్వాత అరెస్టుచేయబడినారు. ఇదిమును ... నుకొనినదే. నేను హర్తాల్ చేయుటగాని సభలుగాని, అయినను తిరుగుటగాని ... గుణములను మాటలచేతగాని ... చను కూడలేదు. ఈ కారణముగను, వినోబాగారియందు ఆపరదలమైనశక్తిగల సత్యము ప్రస్థలో అసంఖ్యాకములుగనున్నవి వాటిమేసేజలుకోరికలను నేను త్రోసివేయవలసిపోయెని. యజమానుల సంతోషపూర్వకమైన సమ్మతిలేని దిపనివారలెవరును ... మానరాదు

ముందుచర్య

ముందు చర్యనుగురించి కాంగ్రెసువారలు తొందరపడరాదు వ్యక్తిసత్యాగ్రహమందు ప్రతికారాగారప్రాప్తియు స్వయముగ నొకసంపూర్ణమైన మెట్టైయగును ఈసారి తెరపలేనంత శాసనోల్లంఘకులను పంపవలెననుపద్ధతిని పెట్టుకొనలేదు నాకుపంపుచున్న పేరులను నేనుగ్రహించుకొనుచున్నాను కాని అట్టిపేరులను పంపుచున్నవారలు తమ సాధారణకార్యములను మానరాదు నేనువారిలను పిలుచు యేసోవచ్చును సూచనలుచేయుటయు ఖద్దరునూలు అహింసయొక్క ప్రత్యక్షచిహ్నములనియు అస్పృశ్యత అణుమాత్రమైననులేకుండజేయుటయు మతసామరస్యస్థాపనము అహింసయొక్క స్పష్టమైనగుర్తులనియు విశ్వసించనివారినెవరినిగాని నేనుపిలిచేదలేదు. అట్టిఅర్హతలన్నియు ఉన్నవారినిమాత్రమే నేను పిలవగలనని తలచరాదు.

ఇప్పటిప్రశ్న

ఇపుడునాకువచ్చిన ప్రశ్న ముందెవరిని పంపవలెననునదిగాక, వినోబాగారి అరెస్టుయొక్క లక్షలకొలదిజనుల ... ముండునునదియైయున్నది. వారెంతమందికి ప్రతినిధి? హింసనుగాని, యుద్ధక్రియనుగాని, సామ్రాజ్య కాంక్షతత్వమునుగాని, నాజీతత్వమును దానిచేసోదరితములను అన్నిటినిగాని నమ్మకొనియుండువారలకు వినోబాగారు ప్రతినిధిగారు అస్పృశ్యతను వదలకయుండువట్టియు, మతసామరస్యము అసాధ్యమనితలచువట్టియు, లేక చర్ఖాయందుగానివిశ్వాసములేనివారగుటచే ౭ లక్షలగ్రామాల ఉద్ధరణయందే విశ్వాసమలేనట్టియు జనులకువారు ప్రతినిధి కాజాలరు. అట్టివారలకు వినోబావలన ప్రయోజనమేదియులేదు. అట్టివారి బుద్ధికిని

వినోబాగారు భారతదేశపు రాజకీయ ఆర్థిక, సాంఘికాభివృద్ధికి ఆటంకమనితోచుచుండును. అయినను. కాంగ్రెసు తన ప్రాథమికస్వత్వమగు అహింసా ప్రచారమును ఇంతముఖ్యసమయమున నిరుపుకొనలేనిచో, భారతదేశమునకు స్వాతంత్ర్యమే రాజాలదు.

ప్రజాస్వామికవ్యవస్థకై పోరాడుచున్నామని బ్రిటను చెప్పుచున్నమాట అడుగడుగునకును భగ్నముచేయబడుచున్నది. భారతదేశములో ప్రజాస్వామికవ్యవస్థయేలేదు. ఒక ఆంగ్లేయుడు చెప్పియుండినట్లు భారతీయులు ఇంతవర కెట్లుండిరో ఇప్పుడుఅట్లే. అనగా సామ్రాజ్యపుబానిసలుగా ఉన్నారు కౌర్జన్యరహితమైన కాంగ్రెసు స్వాతంత్ర్యసమరమునకు విజయము గలిగినచో ప్రపంచమంతటను నిజమైన ప్రజాస్వామిక వ్యవస్థను విజయముకలుగగలదు. దానివలన యూరోపులో యూరపియనులకును, ఈభూలోకములోని శ్వేతేతరజాతులకును స్వాతంత్ర్యముకలుగగలదు. అట్టినియమము దంభార్థముగా నుండరాదు. అది అహింసను సాధ్యమైనంతస్పష్టముగా చూపవలెను.

అసాధారణమైనఫలితమును కోరుచున్నాము. కాబట్టిదానికి తగినమందుకూడ చాలఅసాధారణమైనదిగనుండవలెను నేను చెప్పినట్టి అహింసాపద్ధతియందు తమకునమ్మకమున్నదియు లేనిదియు, తమవిశ్వాసానుసారము వారుఆచరించుచున్నదియు లేనిదియు కాంగ్రెసు తమఆచరణచే చూపవలెను.

—

లస్టర్ దంతమంజన

ఇది ప్రతివారికి అలవాటులోనున్న గొప్ప దంతధావన మంజనము దీని యుపయోగమువల్ల పండ్లవెంట నెత్తురుకారుట, చిగుళ్లువాచుట, నోటిదుర్గంధము ఆశ్చర్యకరముగ నిల్పిపోవును. రెండుమూడు దినములలోనే గుణము విదితమగును. పెలగల టూత్ పేస్టులతో సరిసమానము.

వల బాట్లుం 1కి 0-1-0

అన్ని దుకాణములందును దొరకును.

డిపో:—ది లస్టర్ మాన్యుఫ్యాక్చరింగుకంపెనీ,

చిన్నపేట, బెంగుళూరుసిటీ. (మైసూరు దేశం)

ప్రాథమికస్వత్వములు

తగ్గింపుధర

కర్త. సురవరం ప్రతాపరెడ్డి బి. ఎ. బి. ఎల్.

ఇదివరలో రెండుమాసాలలోనే పైగా ౧౦౦౦ప్రతులు అమ్ముడయ్యెను.

అప్పుడు ౫ అణాలకు ప్రతి అమ్మినారు.

ఇప్పుడు ప్రతి ఒక్కొంటికి ౩ అణాలు మాత్రమే వి. పి.గా 3 పుస్తకాలకు తక్కువ పంపబడవు ఒక్కొక్కటి ... అణాలు ... టిక్కెట్లు పంపగ్రంథ పంపబడును-

గోలకొండ పత్రికాలయము హైదరాబాదు - దక్కన్

సంవత్సరము చందా ... ...
(రాష్ట్రేతర ...) ...
సంపుటం ...
...
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

The only Popular Paper That reaches the masses in the Dominions

Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 15 | Hyderabad-Dn. | Monday 4 November 1940 | *Number* 50

గ్రీసు సేనలు ఒక ముఖ్య స్థలము పట్టుకొనెను

ఇటలీసేనల మందగమనము

మొదటిసారి ఇటలీలోని నేపిల్సుపై బ్రిటిషు విమానాల దాడి

స్థలాంతరమున అక్టోబరు ౨౮వ తేదినుండి సాగచేసినారు గ్రీసుపై ఇటలీదండయాత్రనుగురించి వివరంగితులను తెలిపియున్నాము. నవంబరు ౧వ తేది గ్రీకుసేనలవిజయముచే ముఖ్యమైనది. ఇపుడు గ్రీకుసేనలు ఫ్లోరినాకు పోవురోడ్డుపైనున్నవి. ఆప్రాంతము పర్వతమయము అపర్వతప్రాంతము నకు హృదయమువంటిదగు కేంద్రప్రదేశమును పట్టుకొనుటకై గ్రీకుసేనలు పోరాడుచుపోయి, ౪౫౦౦ అడుగులఎత్తుగల శిఖరముగల్గిన ఒకకొండను నవంబరు ౧వ తేది పట్టుకొన్నవి. ఈకొండ చిక్కుటచే గ్రీకుసేనలు అల్బేనియాలో రాజ్యము ప్రవేశించునట్లయినది. ఈకొండపై మూరమునకు కొల్పుగల ఫిరంగులను పెట్టినచో కొరిట్జాపైబాగు పెట్టిపేల్చవచ్చును. ఇటలీసేనలు "పెరిస్తెరి" నామక పర్వతపంక్తిలో తూర్పుననుండే కనుమను చేయుటకై యత్నించుచున్నవి. ఈకనుమనుండి మొనాస్టరు-సాలొనికాలకు కలుపురోడ్డుపైనుండు ఫ్లోరినాకును మరియు నైఋతిభాగమందు లారిస్సాకును ఆగ్నేయభాగమందు ... మార్గమునిచ్చు రైలుబాటకును చేరవలెనని ఇటలీవారియత్నము అల్బేనియా సరిహద్దునుంచి ఇంతవరకు ఇటలీవారు ౧౦ మైళ్ళదూరమేముందుకుపోయినారు. గ్రీకుసేనలు ఇపుడు ... [illegible]

ఇటలీవారి ప్రకటన

ఇటలీవారు తమసేనలు ... [illegible]

విమానాల దాడులు

[illegible]

బ్రిటిషు విమానాలు

బ్రిటిషు విమానాలు ఇటలీలోని నేపిల్సుపై ... [illegible]

గోల్డెజ్ సబ్బులు

అభినందనములు

[illegible]

గ్రీసులో ఇటలీసేనల ప్రవేశము

మొదటిపేజీ తరువాయి

నాలు ఇటలీవారాక్రమించుకొనియున్న అల్బేనియాభాగపు ప్రధాననగరమగునతిరానాపై గాడిచేసినవి అపరిమితముగా బాంబులు వేసినవి నాటివెంట గ్రీకువిమానాలుకూడ తిరానాపై బాంబులనువేసినవి

జపాను జర్మనుల వైఖరులు

ఇపుడుఈయుద్ధంలోజర్మని జపానులు ఇటలీకిసహాయపడునా అనుప్రశ్న విషయములోజర్మనీయీయుద్ధము తనకు తెలియకుండా ఇటలీప్రారంభించినా మాటఅటుంచి యిదితగిన సమయము కానప్పుడు ప్రారంభించబడినదని కోపము జెందియున్నది. జర్మనీ వైఖరినిబట్టి తానును పోవుటకై జపాను వెచిలగునని. జపానుకుకూడముందుగా ఈయుద్ధముసంగతిని ఇటలీవారు తెలిపినట్లేలోచుచున్నది.

అల్బేనియా సరిహద్దులో

అక్టోబరు ౨౬వతేది అలజడి అల్బేనియాపై ప్రగ్రీసుసరిహద్దులో కొన్ని కాల్పులుజరిగినవి ఆగదుపై ఉగురుగ్రీకులు అరెస్టు చేయబడినారు కాల్పులచే ఇద్దరుఅల్బేనియా సైనికులు చచ్చినట్లును, ముగ్గురుగాయపడినట్లును ఇటలీవారు తప్పపట్టుచున్నారు. సరిహద్దులోఎట్టికాల్పు జరుగలేదనియు అల్బేనియాలోని పెర్మెట గ్రామమునుండికాల్పుశబ్దము వినిపించగా అదేమిటోవిచారించుటకై సరిహద్దువద్ద గ్రీకుసేనాధిపతి అవలివైపుండిన ఇటాలియా సైనికాధికారితో మాట్లాడుటకు అనుజ్ఞకోరినాడు కాని దానికిసమాధానము రాలేదనియు, గ్రీకుఅధికారులనినారు. ఇటలీవారు ... [illegible]

బ్రిటనుపై జర్మను విమానాల దాడులు

[illegible]

హరిజనులకిక ఉద్యోగాలు

హైదరాబాదు (దక్కన్), అదాగు౨౯

హైద్రాబాదుసంస్థాన ప్రభుత్వమువారిట్లు ఒకతీర్మానం బాబేహుకూమతులో ౧౯౩౯ ... బరుగురగానాడు చేసినారని ప్రభుత్వప్రకటనశాఖవారు తెలుపుచున్నారు-

హరిజనులకందరికిన్ని ప్రభుత్వోద్యోగముల పొందుటకు అధికారముగలదు. వారు అర్హులుగా నుండినచో వారికిఉద్యోగాలియ్యబడును. ప్రభుత్వమువారు హరిజనులపైచూపేసానుభూతి చాలా సువ్యక్తంగానుండి-కావున ప్రతిశాఖవారును హరిజనాభ్యర్థులువచ్చిన, వారు అర్హులైన, వారివిషయములో సంపూర్ణసానుభూతిని చూపెందగలరు

జహాన్పూరు హిందువులు లేచిపోదలచుట

సింధురాష్ట్రంలో మరల ముగ్గురు హిందువుల హత్యలు

సింధురాష్ట్రములో జహాన్పూరు గ్రామంలో ... నుండి ... హిందువులను చంపవేసినందువల్ల ఆ గ్రామహిందువులందరును అక్కడినుండి లేచిపో ... [illegible]

క్రొత్త హత్యలు

[illegible]

చైనా జపానుల యుద్ధము

[illegible]

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad-Dn, Editor- S. Prathapa Reddy, B.A. B.L.